**Series : X4YZW**

రోల్ నం.

**Roll No.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**SET ~ 4**

ప్రశ్న-పత్ర కోడ్
**Q.P. Code** **7**

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు

# TELUGU

సమయం : **3** గంటలు
Time allowed : **3** hours

మొత్తం మార్కులు : **80**
Maximum Marks : **80**

| నోట్ / **NOTE** | ~ |
|---|---|
| (I) | ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.<br>Please check that this question paper contains **15** printed pages. |
| (II) | **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.<br>Please check that this question paper contains **14** questions. |
| (III) | విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.<br>Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate. |
| (IV) | **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్న పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**<br>**Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.** |
| (V) | ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 కి ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.<br>15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period. |

~

## General Instructions :

1. Question paper is divided in __4__ Sections.
2. It has __14__ questions.
3. Section – A has __2__ questions from __1__ to __2__.
4. Section – B has __3__ questions from __3__ to __5__.
5. Section – C has __1__ questions from __6__ to __6__.
6. Section – D has __8__ questions from __7__ to __14__.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

1. ప్రశ్నపత్రంలో __4__ విభాగాలున్నాయి.
2. ఇందులో __14__ ప్రశ్నలున్నాయి.
3. విభాగం – A లో __1__ నుండి __2__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.
4. విభాగం – B లో __3__ నుండి __5__ వరకు మొత్తం __3__ ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో __6__ నుండి __6__ వరకు మొత్తం __1__ ప్రశ్న ఉంది.
6. విభాగం – D లో __7__ నుండి __14__ వరకు మొత్తం __8__ ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

### భాగం – A

1. ఈ కింది **గద్యాంశలలో ఒకటి** ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

(A) కారా మాస్టారుగా పిలువబడే "కాళీపట్నం రామారావు" 1924, నవంబరు 9 న శ్రీకాకుళం జిల్లా లావేరు మండలానికి చెందిన మురపాకలో జన్మించాడు. శ్రీకాకుళంలో S.S.L.C. వరకు చదివాడు. భీమిలిలో సెకెండరి గ్రేడ్ ట్రయనింగ్ స్కూలులో ఉపాధ్యాయ శిక్షణ పొందాడు. 1943 నుండి 1946 వరకూ నాలుగైదు చోట్ల వివిధ ఉద్యోగాలు చేసినా స్థిరంగా ఇమడగలిగింది మాత్రం ఉపాధ్యాయవృత్తిలోనే. 1948 నుండి 31 ఏళ్ళు ఒకే ఎయిడెడ్ హైస్కూల్ లో ఒకేస్థాయి ఉద్యోగం చేసాడు. అతను 1972 లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పదవీవిరమణ చేసారు.

~

వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన ఈయన రచనా శైలి సరళంగా ఉంటుంది. ఈయన సామాన్యజ్ఞానం కల పాఠకులు సైతం రచనలో లీనమయ్యేలా, భావప్రాధాన్య రచనలు చేసాడు. ప్రసిద్ధ నవలా రచయిత అయిన యండమూరి వీరేంద్రనాథ్ రామారావు రచనల నుండి ప్రేరణ పొంది ఆయనను గురువుగా భావించేవాడు. ఈయన చేసిన రచనలు తక్కువైనా సుప్రసిద్ధాలు. 1966 లో ఈయన రాసిన "యజ్ఞం" కథ తెలుగు పాఠకుల విశేష మన్ననలు పొందింది. దోపిడి స్వరూప స్వభావాలను నగ్నంగా, సరళంగా, సహజంగా, శాస్త్రీయంగా చిత్రీకరించాడు. దీనికి 1995 సంవత్సరంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

తెలుగులో నవలకు "మాలపల్లి", నాటకానికి "కన్యాశుల్కం", కవితకు "మహాప్రస్థానం" అలాగే కథకు కాళీపట్నం వారి "యజ్ఞం" సుప్రసిద్ధాలని విమర్శకుల అభిప్రాయం. యజ్ఞంతో పాటు, అతని ఇతర ప్రసిద్ధ కథలు – చావు, భయం, ఆర్తి, తీర్పు, జీవధార, వీరడు – మహావీరడు మొదలైనవి.

ఎప్పుడో ఆం.ప్ర. సాహిత్య అకాడెమీ ఈయనకి అవార్డు ఇస్తే ప్రభుత్వవిధానాల పట్ల నిరసనతో ఆ అవార్డుని తిరస్కరించాడు – బ్రహ్మానందరెడ్డి హయాంలో కావచ్చు. ఆ తరువాత 1995 ప్రాంతంలో కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు ప్రకటించినప్పుడు మాస్టారు సందిగ్ధంలో పడ్డారు. ఆ అవార్డుని తెలుగు కథకి ఉపయోగకరంగా వాడవచ్చు అని చాలామంది ఆత్మీయులిచ్చిన ప్రోత్సాహంతో అవార్డుని స్వీకరించారు. అవార్డుగావచ్చిన సొమ్ముని మూలధనంగా పెట్టి, కథానిలయానికి పునాది వేశారు.

తరువాత స్నేహితులు, దాతలు విరాళాలు ఇచ్చేరు. కారా మాస్టారి భావనలో కథానిలయం నిజంగా తెలుగు కథకి నిలయం. అక్కడ దొరకని తెలుగు కథ అంటూ ఉండకూడదని ఆయన ఆశయం. ప్రచురితమైన ప్రతి తెలుగు కథా అక్కడ ఉండాలి. కథలతో పాటు కథా రచయితల జీవిత విశేషాలు, ఛాయాచిత్రాల సేకరణ కూడా చేపట్టారు. ఎక్కడెక్కడి పాత పత్రికల కాపీలు సంపాదించడంలో విపరీతంగా శ్రమించారు. తెలుగులో రాయబడ్డ ప్రతి కథనీ ఈ గ్రంథాలయంలో భద్రపరచాలని స్థాపకుల ఆకాంక్ష.

కథా నిలయం రెండంతస్తుల భవనం. ఆ భవనంలో కింది అంతస్తు ప్రధాన పుస్తక భండాగారం. వెనుక వైపు అరుదైన పుస్తకాల బీరువాలు. ఇక్కడే తెలుగు కథా త్రిమూర్తులు. – గురజాడ, కొడవటిగంటి కుటుంబరావు, రావిశాస్త్రులవి పెద్ద తైలవర్ణ చిత్రాలు ఉన్నాయి. ప్రతి ఏడూ మార్చి ప్రాంతంలో కథానిలయం వార్షికోత్సవం తన ఇంట్లో శుభకార్యంలాగా నిర్వహిస్తారు. బయటి ఊళ్ళనుంచి చాలామంది కథకులూ, కథాభిమానులూ వస్తారు.

తెలుగు సాహిత్యంలో ప్రచురించబడిన కథలను భావి తరాలవారికి పొందుపరచాలన్న బృహత్తర ఆశయంతో కాళీపట్నం రామారావు ఈ కథానిలయాన్ని స్థాపించారు. తెలుగు కథకు అత్యుత్తమమైన ఇటువంటి రిఫరెన్సు గ్రంథాలయం ఏర్పరచే కృషి ఇంతకుముందు జరుగలేదని ప్రొఫెసర్ గూటాల కృష్ణమూర్తి అన్నారు.

**ప్రశ్నలు :**

(i) తెలుగు కథా త్రిమూర్తులు ఎవరు ?

(A) కాళీపట్నం రామారావు, గూటాల కృష్ణమూర్తి, యండమూరి వీరేంద్రనాథ్

(B) రావిశాస్త్రి, కొడవటిగంటి కుటుంబరావు, గురజాడ

(C) చలం, గురజాడ, యండమూరి వీరేంద్రనాథ్

(D) కాళీపట్నం రామారావు, గురజాడ, కొడవటిగంటి కుటుంబరావు

(ii) రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ద్వారా ఇచ్చిన అవార్డును కారా తిరస్కరించడానికి కారణమేమిటి ?

(A) తగినంత పారితోషికం లేకపోవడం (B) నాటి ప్రభుత్వ విధానాలు నచ్చకపోవడం

(C) సాహితీ లోకంలో వచ్చిన విమర్శలు (D) కేంద్రం తనను గుర్తించకపోవడం

(iii) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును స్వీకరించడానికి ప్రధాన కారణం ?

(A) బంధువుల అభ్యర్థనను తోసిపుచ్చలేక

(B) అవార్డు ద్వారా వచ్చిన మొత్తాన్ని తెలుగు కథానికాసానికి ఉపయోగించుకోవచ్చు అన్న ఆశ

(C) అవార్డు ద్వారా వచ్చిన మొత్తాన్ని రచయితల అభివృద్ధికి సహాయం చేయాలన్న కోరిక

(D) (A) మరియు (B)

(iv) కింది వాటిలో కారా రచన కానిది ?

(A) యజ్ఞం (B) ఆర్తి

(C) జీవధార (D) మాలపల్లి

(v) కారా రచించిన కథల్లో బహుళ ప్రాచుర్యం పొందిన కథ

(A) ఆర్తి (B) తీర్పు

(C) జీవధార (D) యజ్ఞం

(vi) కారా రచనల్లో సహజంగా కనిపించేవి

(A) పాఠకుల అభిరుచిని అనుసరించి విషయ ప్రాధాన్యత

(B) సరళత్వం, సహజత్వం, శాస్త్రీయత

(C) కరుణ రసాత్మక శైలి, ఇతివృత్త ప్రాధాన్యం

(D) వర్ణనాత్మక దృష్టి, సునిశిత హాస్యం

**(OR)**

(B) అలుగురాజు జ్యేష్ఠ పట్టి నలగామ రాజు. తండ్రి తర్వాత పల్నాడు గద్దెనెక్కాడు. అలుగురాజుకు సతులు ముగ్గురు. నలగామరాజు తొలి భార్య సంతానం. పెదమలి దేవుడు, పినమలిదేవుడు, బాలమలి దేవుడు, జుట్టి రాజు, పెరుమాళ్ళ రాజు, కామరాజు ద్వితీయ కళత్రానికి జన్మించారు. పల్నాటి రాజ్యంలోని చిట్టి గామాలపాడులో రామిరెడ్డి ఒక కర్షకుడు. నిస్సంతు. ఒకనాడు పొలాన్ని దున్నుతుంటే పసిబిడ్డ రోదన పొదలో నుండి వినిపించింది. వెంటనే ఆ బిడ్డను ఇంటికి తీసుకెళ్లాడు. ఆ దంపతులు ఆ బిడ్డను తమ అదృష్టంగా భావించారు. నాగేంద్రుని వరప్రసాదం వల్లనూ నాగలి దున్నుతూ ఉంటేనూ ఆ బిడ్డ తనకు దొరికింది కనుక నాగమ్మ అని పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. బాల్యమంతా నాగమ్మ ఆడింది ఆటగా పాడింది పాటగా పెరిగింది. యుక్త వయసు రాగానే ఆమెకు పెళ్లి చేశారు. విధి వక్రించి కొంత కాలానికి నాగమ్మ భర్తకు నూరేళ్లు నిండాయి. ధైర్యం కోల్పోకుండా వితంతువు అయిన నాగమ్మ చదువుతోపాటు, కత్తి సాము, విలువిద్య వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. ఒకరోజు నలగామ రాజు తన సేనతో చిట్టి గామాలపాడు సమీపానగల అడవికి వెళ్ళాడు. అలసి విశ్రాంతి తీసుకోబోయే సమయంలో ఒక బెబ్బులి మీదకు రాసాగింది. ఆయుధం అందుకునే సమయం లేదు. ఇంతలో విచిత్రంగా అమ్ము ఒకటి సూటిగా వచ్చి దాని గుండెల్లో గుచ్చు కుంది. తన ప్రాణదాత ఎవరా అని నలగాముడు శరం వచ్చిన దిక్కుకి చూశాడు. మరొక విస్మయం. ఆమె ఒక కర్షక వనిత. రాజ ప్రశంసలు అందుకున్న నాగమ్మ తమకున్నంతలో వారికి రుచికరమైన భోజనం పెట్టి వారిని సాగనంపింది. నలగమూడి రాజధాని గురజాల చేరగానే పరిపాలనలో సలహాలు ఇవ్వటానికి ముఖ్య పట్టణం రమ్మని ఆహ్వానం పంపాడు. ఇంకేముంది నాగమ్మ పని రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయ్యింది. వెంటనే నాగమ్మ నలగాముని ఆంతరంగిక పరివారంలో చేరింది. సలహాలు ఇవ్వడంతో పాటు మెల్లగా అధికార పగ్గాలు చేపట్టడానికి పావులు కదిపింది. తనకు అనుకూలమైన వారిని చాప కింద నీరులా కీలక పదవుల్లో నియమించింది. రాజును కీలుబొమ్మను చేసింది. బ్రహ్మనాయుడుపై కొండెములు చెప్పి, అనుమానాలు రేకెత్తించి, ద్వేషము కల్పించి అతనిని పదవీచ్యుతుణ్ణి చేయడంలో విజయం సాధించింది.

ప్రశ్నలు :

(i) యుక్త వయసులో నాగమ్మకు వచ్చిన కష్టమేమిటి ?

(A) దురదృష్టం వెంటాడడం (B) పెళ్లి జరగడం

(C) భర్త చనిపోవడం (D) యుద్ధం చేయాల్సి రావడం

(ii) నాగమ్మ నలగాముని ఎందుకు రక్షించింది ?

(A) రాజును పెళ్లి చేసుకోవడానికి (B) రాజ్యం కోసం

(C) పదవి కోసం (D) పైవేవీ కావు

(iii) నలగాముడు నాగమ్మ రుణం ఎలా తీర్చుకున్నాడు ?

(A) ఆభరణాలు, కానుకలతో

(B) రాజ్యాధికారమిచ్చి

(C) ఆంతరంగిన పరివారంలో స్థానం ఇచ్చి

(D) పైవన్నీ

(iv) బ్రహ్మనాయుడు పదవీచ్యుతుడు ఎలా అయ్యాడు ?

(A) తనపై అబద్ధాలు చెప్పండం వల్ల (B) అనుమానాలు కల్పించడం వల్ల

(C) తనపై ద్వేషం కలిగించడం వల్ల (D) పైవన్నీ

(v) "రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయింది" అనే సామెతకు అర్థం ఏమిటి ?

(A) రొట్టెకు అదృష్టం కలగడం

(B) అవకాశం, అదృష్టం కలిసి రావడం

(C) రాజు ప్రాణం కాపాడే అవకాశం దక్కడం

(D) పైవేవీ కావు

(vi) 'చాప కింద నీరులా' అంటే ?

(A) కంటికి కనిపించకుండా వచ్చే నీరు

(B) పనికిరాకుండా పోయిన కార్యం

(C) చేజారిన రహస్యం

(D) మనకు తెలియకుండా వచ్చే ప్రమాదం'

2. ఈ క్రింది **గద్యాంశాలలో ఒకటి** ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాల్ని రాయండి. **6 × 1 = 6**

(A) జీవితంలోని అన్నిదశలలోనూ ఆనందకరమైనది బాల్యదశ. సౌధానికి పునాదిరీతి జీవితానికి ఆ దశ పటిష్టత చేకూరుస్తుంది. బాల్యంలో అనుభవించిన కష్టాలు మానవమానములు, భోగభాగ్యాలు, మరపురాని ఘటనలు మిగిలిన దశలలో ప్రభావం చూపుతాయి. బాల్యదశ ఎట్టిదైనా దానితో సంబంధము లేని ఉత్తమఫలాలను భావిజీవితంలో ఆయావ్యక్తులు సమాజానికి అందిందవచ్చును. ఆగర్భదరిద్రులై కడగండ్లను బాల్యంలో అనుభవించినవారు ప్రతీకారం తీర్చుకొనేరీతిలో విషఫలాలను సంఘానికి ప్రసాదిస్తారని రూఢిలేదు. బాల్యంలో భోగభాగ్యాలను అనుభవించిన వారు అమృత ఫలాలొసుగువారనీ నిరూపణకాలేదు. బురదలో పుట్టినా అందాలీనే పద్మాన్ని పోలిన సత్పురుషులుగా వారు మారవచ్చును. క్షీరంతో పెంచినా విషంకక్కే సర్పం వలె దుర్జనులుగామారవచ్చును. ప్రతిజీవి వారసత్వంగా జన్యువులద్వాలా కొన్ని లక్షణాలు పుణికిపుచ్చుకుంటుంది. నాస్తికులు దాన్ని ప్రకృతి అంటే, ఆస్తికులు దైవలీల అన్నారు. అదే సహజాతం వ్యక్తి జీవితంలో కొన్ని సందర్భాలలో సహజాతానిది పైచేయి, అయితే మరికొన్ని ఘటనలలో అలవాట్లు సహజాతాన్ని అడసులో తాటిపండు అదిమినట్లు అదుముతాయి అని మానసిక విశ్లేషకులు కొంతమేరకు ఊహించగలరు. కానీ, దీనికిది పూర్ణకారణమని నిర్ధారించలేరు. ఏలననగా మానసిక శాస్త్రము పూర్ణశాస్త్రమము కాదు, అది అర్థశాస్త్రము (సైన్స్‌లో సగభాగం).

**ప్రశ్నలు :**

(i) సహజాతం అంటే ఏమిటి ?

(A) నేర్చుకున్నది (B) పుట్టుకతో వచ్చినది

(C) పుట్టుకలో కొంతనేర్చుకున్నది (D) అన్నీ

(ii) ఆస్తికులు అంటే ఎవరు ?

(A) బాగాడబ్బున్నవారు (B) స్థిరాస్తులున్నవారు

(C) పురుషప్రతిష్ఠలు కలిగినివారు (D) దేవుడున్నాడని చెప్పేవారు

(iii) మానసిక విశ్లేషకులు అంటే

(A) మానసిక వైద్యులు

(B) నరములకుసంబంధించిన వైద్యులు

(C) మనస్సుగురించిలోతుగా తెలిసినవాడు

(D) పైవన్నీ

~

(iv) పై పేరాలో దుర్జనులను ఎవరితో పోల్చారు ?

(A) పద్మాలతో (B) విషాన్నికక్కేసర్పాలు

(C) ప్రకృతితో (D) అమృతం

(v) జీవితంలో ఉన్న అన్నిదశలలో ఆనందకరమైన దశ ఏది ?

(A) బాల్యదశ (B) వివాహదశ

(C) వృద్ధాప్యదశ (D) యౌవనదశ

(vi) బాల్యంలో అనుభవించినవి, జీవితంలో మిగిలినదశలలో ప్రభావం చూపిస్తాయి ? అవి ఏంటి ?

(A) కష్టాలు (B) మానవమానములు

(C) భోగభాగ్యాలు (D) A, B, C లు

**(OR)**

(B) పొదుపు అనగా దుబారా చేయకుండా కూడబెట్టడం లేదా నిలువచేయడమని అర్థం. నిత్యం మనుషులు ఎన్నో ఖర్చులు చేస్తున్నారు. అందులో ముఖ్యమైనవి కొన్ని, అనవసరమైనవి మరికొన్ని. అవసరరానికి ఖర్చు చేయక తప్పదు. అవసరం లేకున్న కొందరు తమ డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెడతారు. అట్టి వ్యయం వల్ల లాభం, చేకూరదు సరి కదా కొన్ని చిక్కులు కూడా వస్తాయి. అత్యవసర సమయాల్లో వాడుకోవడానికి వీలు లేక అప్పు చేయవలసి వస్తుంది. కనుకనే శ్రద్ధ, ముందుచూపు, మితవ్యయం అవసరం. ఈ లక్షణాలను అలవర్చుకొని పొదుపు చేయవచ్చు. పొదుపు వ్యక్తికి, కుటుంబానికి, దేశానికి మేలు చేకూరుస్తుంది. పొదుపు అనేది డబ్బు, కాలం, వస్తువులు, పదార్థాలు మొదలగు వాటికి వర్తిస్తుంది. వీనిలో ముఖ్యమైనది డబ్బు. ఇది స్వార్జితం లేదా పిత్రార్జితం కావచ్చు. డబ్బు లేదా సంపద ధన రూపంలోను, భూమి రూపంలోను, నగల రూపంలోను ఉంటుంది. ధనాన్ని వృధాగా ఖర్చు చేయడం కూడా సప్త వ్యసనాలలో ఒకటి. ధనాన్ని జాగ్రత్త చేసుకోవడం గొప్ప ప్రజ్ఞ, చేతికి అందిన ధనాన్ని విందులకు, విలాసాలకు, బట్టలకు, తిరుగుళ్ళకు లెక్కలేకుండా, హద్దు అదుపు లేకుండా ఖర్చు చేస్తే అవసరమగు సమయంలో డబ్బు లేక అప్పుల పాలు కావలసి వస్తుంది. పిల్లల చదువులకు, పెళ్ళిళ్ళకు, వైద్యములకు కావలసిన డబ్బును ఒకేసారి సమకూర్చుకోలేం. నిత్యం ఖర్చులను తగ్గించుకొని కొంత కూడబెడితే పొదుపరై ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా సుఖపడవచ్చు.

~

ధనం విషయంలో పొదుపరితనమున్నట్లే కాలాన్ని కూడా వృథా చేయరాదు. మనిషి జీవితకాలం చాలా పరిమితమైనది. ముందుచూపుతో రేపటి పనిని నేడు ముగించుకోవడం ఉత్తమ లక్షణం. దీనివల్ల ఎంతో ప్రయోజనముంటుంది.

అలాగే నిత్యం మనం వాడుకొనే వస్తువులను దుబారా చేయకూడదు. చిన్నపిల్లలు మొదలుకొని పెద్దల దాకా వస్తువులను పనికిరాకుండా చేస్తున్నారు. వస్తువులను పొదుపు చేస్తే ఖర్చు తగ్గుతుంది. డబ్బు మిగులుతుంది. కొన్ని పదార్థాలు పనికిరానివనీ, ఉపయోగపడవనీ కాల్చివేయడం గాని, పారవేయడంగాని చేస్తాడు. ఉదాహరణకు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు, ఇనుప సామాన్లు మొదలగునవి నిరుపయోగాలు కావు. అవి పునరుత్పత్తికి ఉపయోగపడతాయి. వాటిని కొనేవారు కూడా చాలామందే ఉంటారు. మనకు పనికిరావనుకున్న పాత వస్తువులను జాగ్రత్త చేసి అమ్మితే కొంత డబ్బు లభిస్తుంది. ఆ డబ్బును పొదుపు చేయవచ్చు.

పొదుపును పాటించి ధనాన్ని పెట్టుబడిగా ప్రజల నుండి స్వీకరించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుటకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధ్వర్యంలో పొదుపు ఉద్యమాలు నడుపుతున్నాయి.

ప్రభుత్వాలు కూడా తమ తమ శాఖలలో జరుగు ఖర్చులను తగ్గించి పొదుపు చేయవలసి ఉంటుంది. తద్వారా జాతీయ సంపద పెరిగే వీలు ఉంటుంది. దేశ ప్రగతికై ఒక్క ధనం విషయంలోనే కాక నీరు, విద్యుచ్ఛక్తి, పెట్రోలు మొదలైన వనరుల విషయంలో కూడా పొదుపు పాటించటం ప్రతి పౌరుని కర్తవ్యం.

**ప్రశ్నలు :**

(i) పొదుపుకు కావలసిన లక్షణాలు ఏవి ?

(A) పిత్రార్జితం, అత్యవసర వ్యయం, గొప్ప ప్రజ్ఞ

(B) చదువు, బ్యాంకు డిపాజిట్లు, నిజాయితీ

(C) శ్రద్ధ, ముందుచూపు, మితవ్యయము

(D) లాభాలు వచ్చే సంస్థల్లో పెట్టుబడి, ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ, తక్కువ రుణాలు

(ii) పొదుపు అనేది ఏయే విషయాలకు వర్తిస్తుంది ?

(A) వస్తువులు, కాలం, డబ్బు

(B) కాలం, స్వార్జితం, నగలు

(C) స్వార్జితం, పెట్టుబడి, వస్తు సంపద

(D) ఆభరణాలు, ప్రజ్ఞ, డిపాజిట్లు

(iii) అవసరమైన సమయాల్లో డబ్బులు లేకపోతే కలిగే పరిణామం ?

(A) వ్యసనాలకు బానిస కావడం

(B) కార్యాలు ఆగిపోవడం

(C) అప్పు చేయాల్సి రావడం

(D) పాత వస్తువుల్ని అమ్ముకోవాల్సి రావడం

(iv) ఏది ఉత్తమ లక్షణం ?

(A) జీవితకాలం ఖర్చు చేయకుండా ఉండడం

(B) మిగిలిన డబ్బును బ్యాంకుల్లో దాచుకోవడం

(C) ముందు చూపుతో రేపటి పనిని నేడు ముగించడం

(D) రాబోవు తరాలకై కూడబెట్టడం

(v) క్రింది వానిలో సముచితం కాని వాక్యం ఏది ?

(A) పునరుత్పత్తికి అవకాశం ఉన్న పాత వస్తువుల్ని అమ్ముకోకపోవడం

(B) పరిమితమైన జీవిత కాలాన్ని వృధా పరచకుండా ఉండడం

(C) డబ్బును వృధాగా ఖర్చు చేయడం ఒక వ్యసనం

(D) పైవన్నీ

(vi) దేశ పౌరుల కర్తవ్యం ఏమిటి ?

(A) విదేశీ సంపదను ఆకర్షించడం

(B) అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా చేయడం

(C) నీరు, విద్యుచ్ఛక్తి, పెట్రోలు వంటి వనరుల్ని పొదుపుగా వాడడం

(D) ప్రభుత్వ ధనాన్ని రెట్టింపు చేయడం

~

భాగం – B

3. ఛందస్సు – ఈ క్రింది వాటిలో ఏవైన **ఆరు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

(i) కింది వానిలో ఏది సూర్యగణం ?

(A) UII (B) UIU (C) IIII (D) III

(ii) జగణం నాలుగుసార్లు వచ్చే ఛందస్సు ఏది ?

(A) ఉత్పలమాల (B) శార్దూలం (C) చంపకమాల (D) మత్తేభం

(iii) క్రింది పాదంలో వచ్చే గణాలు ?

"స్థానమహాకవీంద్రు నిజదర్శన కౌతుక వైభవాగతున్"

(A) మసజసతతగ (B) భరనభభరవ (C) నజభజజజర (D) సభరనమయవ

(iv) ఒక సూర్య గణం రెండు ఇంద్ర గణాలు రెండు సూర్య గణాలు వరుసగా వచ్చే ఛందస్సు ఏది ?

(A) తేటగీతి (B) ఆటవెలది (C) శార్దూలం (D) చంపకమాల

(v) క్రింది పాదాల్లో వరుసగా ఏయే గణాలు వస్తాయి ?

అనువు గాని చోట అధికుల మనరాదు

కొంచె ముండు టెల్ల కొదువ గాదు

(A) సలం, జగణం, నగణం, గలవం, గలవం
గలం, గలం, నగణం, గలం, గలం

(B) నగణం, గలం, గలం, నలం, సలం
గలం, గలం, గలం, నగణం, గలం

(C) నగణం, గలం, గలం, జగణం, రుణం
నగణం, నగణం, గలం, గలం, నగణం

(D) భగణం, సగణం, జగణం, నలం, నగం
గలం, నగణం, జగణం, గలం, గలం

(vi) మ, స, జ, స, త, త, గ అనే గణాలు వచ్చే ఛందస్సు ఏది ?

(A) చంపకమాల (B) మత్తేభం

(C) శార్దూలం (D) ఉత్పలమాల

(vii) చంపకమాల పద్యంలో యతి స్థానం

(A) 10వ అక్షరం (B) 11వ అక్షరం

(C) 12వ అక్షరం (D) 13వ అక్షరం

~

4. అలంకారాలు – ఈ క్రింది వాటిలో **ఆరు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **6 × 1 = 6**

(i) నీ దంతముల కాంతి ఉండగా ఇంట వేరే విద్యుత్ దీపము లేల – ఇందలి అలంకారం ?

(A) ఉపమాలంకారం (B) అతిశయోక్తిఅలంకారం

(C) రూపకాలంకారం (D) ఉత్ప్రేక్షాలంకారం

(ii) అవర్ణ్యము అనగా ?

(A) ఉపమేయం (B) ఉపమానం

(C) ఉపమా వాచకం (D) సాధారణ ధర్మము

(iii) ఉత్ప్రేక్షాలంకారం ప్రధాన లక్షణం ?

(A) ఊహ (B) పోలిక

(C) అభేదం (D) అతిశయం

(iv) ఒక వస్తువుని అనేకులు అనేక విధాలుగా వర్ణిస్తే –

(A) రూపకాలంకారం (B) అర్థాంతరన్యాసాలంకారం

(C) ఉత్ప్రేక్షా అలంకారం (D) శ్లేషాలంకారం

(v) హనుమంతుడు సముద్రమును లంఘించెను. మహాత్ములకు సాధ్యము కానిది ఏమున్నది ? – ఇందులో సామాన్య వాక్యం ఏది ?

(A) హనుమంతుడు సముద్రమును లంఘించెను

(B) మహాత్ములకు సాధ్యము కానిది ఏమున్నది ?

(C) సముద్రము మహాత్ములు సామాన్యులు

(D) పైవేవీ కావు

(vi) "అర్జునుడి కోపాగ్నికి శత్రుమూకలు భస్మీపటలమైనవి" – ఇందలి అలంకారం ?

(A) శ్లేషాలంకారం (B) ఉత్ప్రేక్షాలంకారం

(C) అర్థాంతరన్యాసాలంకారం (D) రూపకాలంకారం

(vii) ఉపమా వాచకం అంటే ?

(A) వర్ణ్య వస్తువును తెలియజెప్పేది (B) అవర్ణ్య వస్తువును తెలియజెప్పేది

(C) పోలికను తెలియజెప్పేది (D) సాధారణ ధర్మాన్ని వ్యక్తపరిచేది

5. ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. **1 × 5 = 5**

It is beyond doubt that the threats of disintegration are staring us in the face. If we Indians keep on remaining disunited in the name of religion, community or language, the country will become weak. If we do not sink petty differences our freedom is in peril. Divisions on the basis of language or community will have serious repercussions. We must realize that we have the strong bond of cultural heritage and must not let ourselves fall apart and disintegrate. We must show to the world that a country with as old tradition as ours can hold back personal differences for the sake of higher interest of the country. Toleration, co-operation and feeling of brotherhood should guide us in maintaining the national unity of our country.

## భాగం – C

6. ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక విషయాన్ని** గురించి **రెండు వందల** పదాల్లో వ్యాసం రాయండి. **1 × 6 = 6**

(i) మాదక ద్రవ్యాలు. నుంచి నేటి విద్యార్థులు, యువతను రక్షించే మార్గాలు.

(ii) భారతదేశం – భిక్షగాళ్ళ సమస్య

(iii) మూఢనమ్మకాలు – నిర్మూలన మార్గాలు

(iv) స్వచ్ఛ భారత్

## భాగం – D

7. ఈ క్రింది వాటిలో ఒక దానికి అర్థ సందర్భాన్ని రాయండి. **1 × 4 = 4**

(i) ఇది విన్న వాడెంత కృష్ణ భక్తుడైన నవ్వకయుండలేడు

(ii) ఈ ఉద్యమం కాంగ్రెస్ లోని మితవాద జాతీయవాదుల్ని, హిందూ ముస్లింలను ఐక్యం చేసింది.

8. క్రింది వాటిలో **రెండు ప్రశ్నలకు** సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) పూర్వకాలంలోని వేడుకలు, వినోదాల గురించి వివరించండి.

(ii) వేమన కవిత్వంలోని నీతుల్ని వివరించండి.

(iii) చాటువుని నిర్వచించి ఖడ్గతిక్కన వృత్తాంతాన్ని పేర్కొనండి.

9. క్రింది వాటిలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ, తాత్పర్యాలను రాయండి ? **1 × 6 = 6**

(i) నుతజల పూరితంబులకు నూతులు నూఱిటి కంటె సూనృత
వ్రత యొక బావి మేలు మఱిబావులు నూఱిటి కంటె నొక్క స
త్క్రతు వదిమేలు తత్క్రతు శతంబున కంటె సుతుండు మేలు త
త్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్

**(OR)**

(ii) తమ్మునిగూడి పుణ్య గుణధాముడు రాముడు వచ్చి మాల్యవం
తమ్మున సైన్య సంఘము ముదంబున గొల్వగ నుండి భూమిపై
మిమ్ముల జూచి రండనుచు మేటి కపీంద్రుల బుచ్చి యందు మొ
త్తముగ మమ్ము గొందఱను దక్షిణ భాగము చూడ బంపు చున్

10. క్రింది వాటిలో **ఒక దానికి** అర్థ సందర్భాన్ని రాయండి. **1 × 4 = 4**

(i) మంగళనాదా లాగనె లేదు
అప్పగింతలు అవ్వనెలేదు

(ii) అంతర్జాతీయ వ్యాపార తుఫానులో సొంత ముద్ర చెరిగిపోయిన వింత వస్తువును నేను

~

11. క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** ఇరవై వాక్యాలలో సమాధానం రాయండి. **1 × 5 = 5**

(i) మనుషుల్లో ఏ విధంగా చైతన్యం వస్తుందని అద్దేపల్లి వారు చెప్పారు?

(ii) కలేకూరి ప్రసాద్ వరకట్న దురాచారాన్ని వివరించిన తీరు తెలపండి.

12. క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమగ్రంగా సమాధానం రాయండి. **1 × 6 = 6**

(i) 'తెరిచిన కళ్ళు' నాటికలో డాక్టర్ పాత్ర స్వభావం తెల్పండి.

(ii) "ఆశ ఖరీదు అణా" నాటిక సారాంశం రాయండి.

13. క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** విపులంగా సమాధానం రాయండి. **1 × 6 = 6**

(i) శతక లక్షణాల్ని తెలిపి ఏదైనా ఒక భక్తి శతకాన్ని వివరించండి.

(ii) నవలను నిర్వచించి నవల వికాస దశను పేర్కొనండి.

14. క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) చేమకూర వేంకట కవి రచనా చమత్కృతిని తెల్పండి.

(ii) కందుకూరి వారి సాహితీ సేవను వివరించండి.

(iii) తిరుపతి వేంకటకవుల్ని పరిచయం చేయండి.

---

~